# అర్హులందరికీ దళితబంధు

- బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- వెల్గటూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



కప్పరావుపేటలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, అక్టోబర్ 5: వచ్చే ఆరేండ్లలో అర్హులందరికీ దళితబంధు మంజూరు చేస్తామని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ, దివ్యాంగ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. ఏ ఒక్క రూ ఆందోళన చెందవద్దని సూచించారు. గురువారం వెల్గటూర్ మండలంలోని కప్పారావుపేటలో ₹ 1.05 కోట్లతో పంచాయతీ భవనం, సీసీ రోడ్లు, మాల సంఘ భవన నిర్మాణ పనులు, స్తంభంపల్లి శివారులో ₹ 2 కోట్లతో నిర్మించనున్న అంబేద్కర్ విజ్ఞాన భవన్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నిరుపేద దళితులను ధనికులుగా చేసేందుకు దళితబంధు పథకానికి అంకురార్పణ చేశారని చెప్పారు. స్తంభంపల్లి శివారులో విజ్ఞాన భవన్‌తో పాటు అగ్రికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సుధారాణి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్, సర్పంచులు లక్ష్మణ్, రూపా రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ధర్మపురి నియోజకవర్గానికి రూ.15 కోట్లు**

ధర్మపురి, అక్టోబర్ 5 : ధర్మపురి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ₹ 15 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర ప్లానింగ్ ప్రత్యేక చీఫ్ సెక్రటరీ కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మపురి, బుగ్గారం, వెల్గటూరు, ఎండపల్లి, పెగడపల్లి, గొల్లపల్లి మండలాల్లో 203 అభివృద్ధి పనులకు ₹11కోట్ల 24లక్షల 20వేలు, ధర్మారం మండలంలోని 74 పనులకు ₹3 కోట్ల 75 లక్షల 80 వేల చొప్పున మంజూరైనట్లు వివరించారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.



హాజరైన ప్రొఫెసర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు

# మెడికల్ కాలేజీలో ఫ్రెషర్స్ డే హంగామా

- ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 5: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గురువారం విద్యార్థులు ఫ్రెషర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివ రాంప్రసాద్, సూపరింటెండెంట్ రాములు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్ఎస్ ఖాద్రి, డాక్టర్ రఘు, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

# బీఆర్ఎస్‌తోనే రైతాంగానికి న్యాయం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కే రవీందర్‌రావు


కోరుట్ల, అక్టోబర్ 5: బీఆర్ఎస్ సర్కారుతోనే రై తాంగానికి న్యాయం జరుగుతుందని కోరుట్ల ఎ మ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని కల్లూరు రోడ్డు ఎస్సారెస్పీ క్వార్టర్స్ ఆవరణలో నిర్మించిన పీఏసీఎస్ భ వనాన్ని ప్రారంభించారు. కేడీసీసీబీ భవన ని ర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మా ట్లాడు తూ కాళేశ్వరం జలాలతో వరద కాలువలు నిండుకుండలా మారయన్నారు. ఉమ్మడి పాలకులు సాగుపై నిర్లక్ష్యం చేయడంతో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో సాగు సంస్కరణలకు శ్రీకారం చు ట్టారని చెప్పారు. రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా లో నీటి వనరుల పెంపుతో భూగర్భ జలా ల నీటి మట్టం 8 మీటర్లకు పెరిగిందన్నారు. ప్రస్తు తం 65 లక్షల ఎకరాల్లో వరి పంట, ఇతర పంటలతో కలిసి కోటి 40 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చే సుకుంటున్నామన్నారు. కర్నాటక లో ప్రభుత్వం అన్న లక్ష్మీ పథకం ద్వారా పేదలకు అందిస్తున్న బియ్యాన్ని తెలంగాణ నుంచి సరఫరా చేయడం గర్వకారణమన్నారు. ప్రభుత్వం సహకార సంఘా ల ద్వారా రైతులకు రుణాలు ఇప్పించి వారి ఆర్థిక బలోపేతానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బీ ఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ము న్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, ఎంపీపీ తోట నారాయణ, సహకార సంఘం అధ్యక్షుడు ఎలిశెటి భూంరెడ్డి, వైస్ ఎంపీపీ చీటీ స్వరూప, ఆర్బీఎస్ జిల్లా కోఆర్డినేటర్ చీటి వెంకట్రావు. బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, కేడీసీసీ బ్యాంకు సీఈవో సత్యనారాయణరావు, బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ మున్వీర్, సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతిని ధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



కేడీసీసీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

# 7న కేబుల్ బ్రిడ్జిపై మెగా డ్రోన్ షో

- కరీంనగర్‌లో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం
- ఒకేసారి 450 డ్రోన్లతో ఆకాశంలో అద్భుత ప్రదర్శన
- 100 మీటర్ల ఎత్తులో అభివృద్ధి కాంతులు



కార్పొరేషన్, అక్టోబర్ 5: కరీంనగర్ వాసులకు అభివృద్ధితోపాటు ఆహ్లాదాన్ని అందించేందుకు మంత్రి గంగుల కమలాకర్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహా నగరాల్లో మాత్రమే ఏర్పాటు చేసే డ్రోన్ షోను, ఈ నెల 7న కేబుల్ బ్రిడ్జిపై నిర్వహించేందుకు అంతా సిద్ధం చేశారు. శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఒకేసారి 450 డ్రోన్లతో ఆకాశం లో అద్భుత ప్రదర్శన ఇవ్వనున్నారు. కరీంనగర్ సాధించిన అభివృద్ధిని కళ్లకు కట్టేలా.. జిగేల్ మనిపించేలా ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు సినీ సంగీత విభావరి, అనేక సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహించనున్నారు. ఇప్పటికే 'వీకెండ్ మస్తీ' పేరిట గతంలో నిర్వహించిన కార్యక్రమాలకు తోడుగా సరికొత్తగా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆరే



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 5 : వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల మండలం చల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.కోటి 70 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ కల్లాల నిర్మాణానికి గురువారం ఆయన జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రంలో రైతుల జీవన విధానంలో మార్పులు వచ్చాయని, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు పెరిగి పచ్చదనంతో పల్లెలు కళకళలాడుతున్నాయన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కడా ఒక ఎకరం పొలం కూడా ఎండిపోలేదని, బావులు, కాలువల్లో పుష్కలంగా నీరుందన్నారు. ధాన్యం కొనుగోలులో కేంద్రం ఇబ్బందులు పెట్టినా ప్రతి గింజా కొన్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని, రైతు సంక్షేమమే ఆయన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ నక్కల రాధ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ రాజేంద్రప్రసా ద్, ప్యాక్స్ చైర్మన్లు సందీప్‌రావు, మహిపాల్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, డీఎం ప్రకాశ్, కార్యదర్శి రాజశేఖర్, సర్పంచ్ గంగనర్సు రాజన్న, పాల్గొన్నారు.

చింతకుంటలో కారుగుర్తుకు ఓటేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు



# పేదల కళ్లలో ఆనందమే లక్ష్యం

- కారు గుర్తుకు ఓటేయండి
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనర్సింహారావు

కథలాపూర్, అక్టోబర్ 5: పేదల కళ్లలో ఆనందం చూడాలన్నదే తమ లక్ష్యమని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనృసింహారావు స్పష్టం చేశారు. గురువారం ఆయన కథలాపూర్ మండల పర్యటనకు రాగా, మండల నాయకులు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో సుమారు వంద కార్లతో స్వాగతం పలికారు. అనంతరం చింతకుంటలోని ముదిరాజ్, కురుమ, ఒడ్డెర సంఘం సభ్యులు బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం గ్రామంలో చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ, వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడు, మండల ప్రజలు కట్టుబాటుతో ఉండి కారు గుర్తును గెలిపిస్తే సీఎం కేసీఆర్ నేతృత్వంలో పనిచేసి గ్రామంలోని గుడిసెలన్నీ పోయి, పక్కా ఇండ్లు రావాలన్న ఆశయంతో పనిచేస్తానని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 500 మందికి చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. మరో 70 మందికి మెరుగైన వైద్యం అవసరమని గుర్తించామని, వారిని కరీంనగర్ దవాఖానకు తీసుకెళ్లి అవసరమైన చికిత్స అందిస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు తదితలు పాల్గొన్నారు.